# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

బుధవారం 26 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# గుంటూరు పల్నాడు




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం
26 ఫిబ్రవరి
2025
పేజీ 2
గుంటూరు
పల్నాడు



# మహాశివరాత్రికి ముస్తాబైన 3 లో శైవ క్షేత్రాలు

- నేడు మహాశివరాత్రి పర్వ దినోత్సవం
- దేదీప్యమానంగా వెలుగొందుతున్న కోటప్పకొండ, క్వారీ
- భక్తులను ఆకట్టుకునేందుకు రూపుదిద్దుకుంటున్న కరెంటు ప్రభలు
- ఆలయాల వద్ద విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు











# ఎన్నాళ్లకు కలిశాం మిత్రమా..!

- పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక
- ఆప్యాయతగా పలకరించుకున్న విద్యార్థులు

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం అచ్చంపేట గ్రామం స్థానిక బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల 2007-08 పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక పాఠశాల ఆవరణంలో నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. నాటి గురువులను సమావేశానికి ఆహ్వానించి శాలువా, జ్ఞాపికాలతో సత్కరించారు, గురువుల వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు సహాయంగా ఉంటామని భరోసానిచ్చారు. పూర్వ ప్రధాన ఉపాధ్యాయుడు ఆకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ మా విద్యార్థులను ఇలా కలుసుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని ఇలా వారితో సమయం గడపడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని ఆయన వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు. పూర్వ విద్యార్థులలో ఒకరైన మంగళంపల్లి మనోజ్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుకోవడం ఒక అదృష్టంగా మా టీచర్స్ ని సన్మానించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాం, వారు లేకపోయి ఉంటే ఈ రోజు మాకు ఈ ఉన్నత స్థాయిలు వచ్చేవి కావాని ప్రతి ఒక్క స్నేహితుడిని కలిసి మాట్లాడుతున్న సమయంలో భావోద్వేగానికి గురవుతున్నామని వారు అన్నారు, ప్రస్తుత విద్యార్థుల గురించి మాట్లాడుతూ మీరు జాగ్రత్తగా ఉపాధ్యాయులు చెప్పిన వింటూ బాధ్యతగా చదువుకుంటే మీరు రేపు దేశం గర్వించదగ్గ పౌరులు అవుతారని మనల్ని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దిన ఏ ఒక్క ఉపాధ్యాయుడిని, స్నేహితుడిని మర్చిపోకూడదని తల్లిదండ్రుల తర్వాత మన ఎదుగుదల చూసి ఆనందపడే వాళ్లలో ఉపాధ్యాయులు మొదటి వరుసలో ఉంటారని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలకు బ్యాచ్ తరపున ఇన్వర్టర్ బహుకరించారు. విద్యార్థులకు భోజన%శీ% కొరకు 100కేజీ ల బియ్యాన్ని నల్లపాటి ఆంజనేయులు అందించారు. ఆనాటి ప్రధానోపాధ్యాయుడు ఆకుల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, రమణ కుమారి, శిరీష్ బాబు, రమేష్ బాబు, సుబ్బారావు, చుక్క నాగభూషణం, సురేష్ బాబు,వరలక్ష్మి సుభాని,సిబ్బంది ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు అరుణ్ కుమార్, అధ్యాపకులు సుధాకర్, రేమి బాబు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశివరాత్రి కి ముస్తాబైన శైవ క్షేత్రాలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మహాశివరాత్రి పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని శైవ క్షేత్రాలు ముస్తాబయ్యాయి. నేడు మహాశివరాత్రి పండుగను ఘనంగా జరుపుకొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉన్న శివాలయాలను అధికారులు ముస్తాబు చేశారు. మంగళవారం నుంచే భక్తులు పెద్ద ఎత్తున శివాలయాలకు తరలి వెళ్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న శివాలయాలు శివనామస్మరణతో హెూరెత్తిపోతున్నాయి పల్నాడు జిల్లాలో కోటప్పకొండ దేదీప్యమానంగా రంగురంగుల విద్యుత్ కాంతులతో వెలుగొంది పోతోంది. హరోం హర అంటూ శివనామ స్మరణతో భక్తులు కోటప్పకొండకు తరలివస్తున్నారు. దేవాదాయ శాఖ అధికారులు విస్తృతంగా ఏర్పాటు చేశారు. చిలకలూరిపేట, కావూరు, పురుషోత్తపట్నం, నరసరావుపేట, పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున విద్యుత్ ప్రభలు కోటప్పకొండకు నేటి రాత్రికి చేరుకుంటాయి. అన్ని గ్రామాల్లో రంగు రంగుల ప్రభలు భక్తులను పరవశం చేసేందుకు సిద్ధమవుతున్నాయి. గురజాల, సత్రశాల, దైద వంటి గ్రామాల్లో శివాలయం భక్తులను అలరించేందుకు సిద్ధమవుతున్నాయి. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి క్వారీ వద్ద ఉన్న బాల కోటేశ్వర స్వామి దేవాలయం వద్ద దేవాలయ శాఖ అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. గత రెండు రోజుల నుంచి భక్తులు విశేషంగా తరలివస్తున్నారు. చేబ్రోలు ముందు చేబ్రోలు, నారాకోడూరు, గుండవరం, గొడవర్రు, వేజెండ్ల, శుద్ధపల్లి, సేకూరు, వడ్లమూడి గ్రామాల్లో విద్యుత్ ప్రభలు భక్తులను కనువిందు చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. కోటప్పకొండ, వడ్లమూడి క్వారీ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. మునుపెన్నడూ లేని విధంగా వారి వద్ద పెద్ద ఎత్తున స్టాల్స్ ఏర్పాటు చేశారు. పలువురు అన్నదాత ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు క్వారీ, కోటప్పకొండ వద్ద ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆర్టీసీ క్వారీ, కోటప్పకొండకు గుంటూరు నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఏడాది భక్తుల సంఖ్య విపరీతంగా పెరిగే అవకాశం ఉందని దేవాదాయ శాఖ అధికారులు భావిస్తున్నారు.

## లారీ ఢీకొని తల్లీ, కుమార్తె దుర్మరణం

**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :** నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం గోరంట్లలో ఉన్న చిల్లీస్ డాబా సెంటర్లో రోడ్డు దాటుతున్న ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొన్న ఘటనలో ఇరువురు మృతి చెందారు. నల్లపాడు సిఐ కె వంశీధర్ తెలిపిన వివరాల ప్రకారం అడవి తక్కలపాడు కు చెందిన వింజమూరి నాగలక్ష్మి (38), ఆమె కుమార్తె వింజమూరు చరణ్య (14)లు వాహనంపై వారి కుమారుని కలిసి తిరుగు ప్రయాణంలో రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో తల్లి కూతురు అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన వివరాలు తెలుసుకున్న వెంటనే నల్లపాడు సిఐ కే వంశీధర్, ట్రాఫిక్ క్లియరెన్స్ కు ఆదేశాలు జారీ చేశారు. మృత దేహాలకు వెంటనే పోస్టుమార్టం నిర్వహణకు చర్యలు చేపట్టి పోస్టుమార్టం నిర్వహించారు. సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించారు.

## ఆలపాటికి ఓటు.. అభివృద్ధికి రూటు : ఎమ్మెల్యే నరసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పట్టభద్రులు, ఉద్యోగులు ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు వేసే ఓటు అభివృద్ధికి రూటుగా మారుతుందని, గత ఎనిమిది నెల కాలంలోనే రాష్ట్రం ఐదేళ్ల విధ్వంసం నుంచి అభివృద్ధి వికాసం వైపు పయనిస్తోందని, దీన్ని కొనసాగింపుగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను గెలిపించుకోవాలని పట్టభద్రులను గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కూటమి బలపరిచిన ఆలపాటి రాజా పోటీ చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ మనసారా ఆశీర్వదించాలని కోరారు. మంగళవారం గుంటూరులో మాజీ మంత్రి ఆలపాటి రాజా, జనసేన రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పట్టభద్రులు, ఉద్యోగుల భవిత భద్రంగా ఉండాలంటే కూటమి ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలవాలని, శాసనమండలిలో ఆలపాటి రాజా ద్వారా ప్రజా గళాన్ని వినిపించుకోవాలని చెప్పారు. నూతన పారిశ్రామిక విధానం ద్వారా రాష్ట్రంలో ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేసేందుకు సీఎం చంద్రబాబు ప్రణాళిక రూపొందించారని, ఇవన్నీ రానున్న భవిష్యత్తును బంగారుమయంగా చేయబోతున్నాయని అన్నారు. విద్యావంతులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు గుంటూరు, కృష్ణా జిల్లాలపై పట్టు ఉందని, ఎక్కడ ఏ సమస్య వచ్చినా తాను ముందుంటారని చెప్పారు. విద్యావంతులు ఆలోచనాత్మకంగా ఓటు వేయాలని, పెద్దల సభకు వివేకమున్న ఆలపాటి వంటి వారిని పంపించాలని విన్నవించారు.

## ఎమ్మెల్సీ ఓటింగ్ పారదర్శకంగా జరిగేందుకు చర్యలు : జిల్లా కలెక్టర్లతో ఎన్నికల అధికారి కాన్ఫరెన్స్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఉమ్మడి కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల ఓటింగ్ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా అవసరమైన చర్యలు పటిష్టంగా చేపట్టాలని ఉమ్మడి కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల సాధారణ అబ్జర్వర్ వి కరుణ ఉమ్మడి కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోకవర్గ పరిధిలోని జిల్లా కలెక్టర్లకు, ఎస్పీలకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ఉమ్మడి కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల సాధారణ అబ్జర్వర్ వి కరుణ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి , జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ తో కలసి ఉమ్మడి కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల ఓటింగ్ పై ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోకవర్గ శాసనమండలి ఎన్నికల సాధారణ అబ్జర్వర్ వి కరుణ మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికలు 27-02-2025 జరుగుతున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ కు అవసరమైన అన్ని చర్యలు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలన్నారు. ప్రీ పోల్ డే కు సంబంధించి అన్ని ప్రక్రియలు సక్రమంగా చేపట్టాలన్నారు. పోలింగ్ మెటీరియల్ పోలింగ్ అధికారులకు బుధవారం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో పంపిణీ చేసి పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీలు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులు, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి పాల్గొన్నారు.

## త్రికోటేశ్వర స్వామి దర్శించుకున్న యరపతినేని



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామినీ గురజాల శాసనసభ్యుడు య శ్రీనివాసరావు మంగళవారం దర్శించుకున్నారు. దేవస్థానములో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు, యువనాయకులు యరపతినేని నిఖిల్ పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు. అనంతరం శివరాత్రి పర్వదినాన వచ్చే భక్తుల కోసం చేస్తున్న వసతి, భద్రత ఏర్పాట్లను గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు పరిశీలించారు. ఏర్పాట్లు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## క్రమశిక్షణ, సమయపాలన విజయానికి మెట్లు

### ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయండి

### అంజుమన్ ఇస్లామియా పాఠశాల ఫేర్ వెల్ వేడుకలో ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




సమయపాలన, క్రమశిక్షణ విద్యార్థుల విజయానికి మూల స్తంభాలని, పదో తరగతి విద్యార్థులు అత్యద్భుతమైన ఫలితాలు సాధించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరులోని అంజుమన్ ఇస్లామియా పాఠశాల ఫేర్ వెల్ వేడుకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత ఎమ్మెల్యేకు పాఠశాల యాజమాన్యం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ "లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి." అంటూ వివేకానంద చెప్పిన మాటలను ఈ సందర్భంగా ఉటంకించారు. ప్రతి విద్యార్థిలోనూ అపారమైన శక్తి ఉందని, దానిని గుర్తించి ముందుకు సాగాలని సూచించారు. జీవిత నిర్మాణానికి, మానవత్వ వికాసానికి, వ్యక్తిత్వ పరిపూర్ణతకు విద్య తోడ్పడుతుందన్నారు. విద్యార్థులకు ఇప్పటి నుంచే స్పష్టమైన లక్ష్యాలు ఉండాలని, ఆ లక్ష్యం కోసం ఎంతటి కష్టమైనా ప్రయత్నించాలని చెప్పారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకున్న వారిని మార్గదర్శంగా తీసుకోవాలని సూచించారు. సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా ప్రణాళికలు రూపొందించారని తెలిపారు. మెగా పేరెంట్స్, టీచర్స్ ఈవెంట్స్ ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల ప్రోగ్రెస్ పెరిగిందని, దీనికి తల్లిదండ్రులు సంతోషగా ఉన్నారని చెప్పారు. విద్యార్థుల ఆత్మస్థైర్యంతో మానసిక ప్రశాంతతో పరీక్షలకు హాజరు కావాలని, ప్రతి ఒక్కరూ మంచి ర్యాంకులతో పాస్ కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ సూచించారు.








Ph: 224546, 222855
సాయిరమ్య నర్సింగ్ హోమ్
డా॥ కట్టా రమేష్‌బాబు
M.B.B.S., D.Ortho
ఎముకలు, కీళ్ళు, వ్యాధుల వైద్య నిపుణులు
ఎన్.టి.ఆర్ వైద్యసేవ
ఎన్.టి.ఆర్ వైద్యసేవ
మరియు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్
(EHS) పథకం ద్వారా అన్నిరకాల
ఆపరేషన్లు ఉచితంగా
చేయబడును.
డా॥ కట్టా చారులత
M.B.B.S., D.Diab.
స్త్రీల ప్రసూతి వైద్య నిపుణులు
24/7
EMERGENCY SERVICE
లాప్రోస్కోపిక్ సర్జరీ ( కుట్లు లేకుండ ఆపరేషన్) - LAPAROSCOPIC SURGERY
Hystero Laparoscopy: గర్భసంచి మరియు పొత్తి కడుపులోపల కెమెరా ద్వారా పరీక్షించుట మరియు శస్త్ర చికిత్స చేయు సౌకర్యం.
P.C.O.D: అండాశయములో నీటి తిత్తులు తొలగించుట.
FIBROID: గర్భసంచిలో కణితులు తొలగించుట.
Tubal Block: మూసుకుపోయిన గర్భాశయ ట్యూబులను సరిచేయుట.
Appendicectomy: 24గం॥ కడుపునొప్పికి సంబంధించిన ప్రేగును తొలగించుట.
Cholecystectomy: పిత్తాశయములో రాళ్ళను తొలగించుట.
Hysterectomy: గర్భాశయమును తొలగించుట.
KARL STORZ (GERMANY) LAPAROSCOPY ద్వార చేయబడును.


మహాశివరాత్రి
శుభాకాంక్షలు
శాఖమూరి మారుతి
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వైస్ ప్రెసిడెంట్


చిలకలూరిపేట పట్టణ ప్రజలకు
మహాశివరాత్రి
శుభాకాంక్షలు
పి. రమేష్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్
చిలకలూరిపేట, పల్నాడు జిల్లా


మహాశివరాత్రి
శుభాకాంక్షలు..
Jain
HIGH SCHOOL
SCHOOL
ADMISSIONS
OPEN NOW
Your Kids Deserve The
Best Education
JOIN NOW
TRANSPORT FACILITY AVAILABLE
MD Munnu
Secretary & Correspondence
More info
0863 - 2224650
Bapuji Road, Sangadigunta,
Guntur - 522 003.


మహాశివరాత్రి శుభాకాంక్షలు
డా॥ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి గారు
వై.ఎస్.ఆర్.సి.పి. సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త
నియోజకవర్గ ప్రజలకు, వైసీపీ నాయకులు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు..
కళ్ళం విజయభాస్కరరెడ్డి
రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహా మండల సభ్యులు (Ex)
వైఎస్ఆర్‌సీపీ నాయకులు, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా.
రాయపాటి పురుషోత్తంరావు
మార్కెట్ యార్డు చైర్మన్ (Ex)
వైఎస్ఆర్‌సీపీ నాయకులు, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా.


మహా శివరాత్రి శుభాకాంక్షలు..
మహా శివరాత్రి పర్వదినోత్సవం సందర్భంగా
క్వారీలో వేంచేసిన శ్రీ బాల కోటేశ్వర స్వామిని
దర్శించుకునేందుకు విచ్చేయుచున్న
భక్తులకు స్వాగతం.. సుస్వాగతం..
దేవదేవుడిని కనులారా చూసి తరించి
ఆయన కృపకు పాత్రులు కాగలరని కోరుతూ..
పోతుల రామకోటేశ్వరరావు
శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, వడ్లమూడి, చేబ్రోలు మండలం


మహా శివరాత్రి
శుభాకాంక్షలు
హెల్మెట్ ధరించండి...
వేగ నియంత్రణతో
రోడ్డు ప్రమాదాలు
తగ్గించండి...
టి.పి. నారాయణ స్వామి
సి.ఐ., పెదకాకాని
మీరాజ్
ఎ.ఐ., పెదకాకాని
మరియు పెదకాకాని పోలీస్‌స్టేషన్ సిబ్బంది


మహాశివరాత్రి
శుభాకాంక్షలు
రాష్ట్ర నలుమూలల నుంచి
త్రికోటేశ్వర స్వామి దర్శనానికి
వస్తున్న భక్తులకు..పల్నాడు జిల్లా
ప్రజలకు మహాశివరాత్రి
శుభాకాంక్షలు...
వి.యేసుబాబు, M.Sc., B.Ed.,
మండల విద్యాశాఖాధికారి,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.


గురజాల నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత,
డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే
శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారికి,
మండల ప్రజానీకానికి
మహాశివరాత్రి
శుభాకాంక్షలు
మామిడి చంద్రశేఖర్ రావు
తెలుగుదేశం పార్టీ గురజాల నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు


నరసరావుపేట నియోజకవర్గ ప్రజలకు
తెలుగుదేశం పార్టీ నాయకులకు
కార్యకర్తలకు అభిమానులకు
మహా శివరాత్రి
శుభాకాంక్షలు..
కనుమూరి బాజి చౌదిరి
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి
సత్తెనపల్లి నియోజకవర్గం

# ఆకట్టుకుంటున్న నాణేల శివలింగం

## మహాశివరాత్రికి ప్రధాన ఆకర్షణగా ..





**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**

పట్టణానికి చెందిన శివాచారి అనే కార్పెంటర్ ఐదు రూపాయలతో నాణెలతో శివలింగాన్ని రూపొందించాడు. విభిన్నంగా ఉన్న ఈ శివలింగం ప్రజలను ఎంతో ఆకట్టుకుంటుంది. ఈ శివలింగాన్ని తయారు చేయటానికి ఐదు వేల రూపాయలు నాణేలు వినియోగించినట్లు తెలిపారు. సత్తెనపల్లి, విజయవాడ, తెనాలి లకు చెందిన బంధుమిత్రులు,స్నేహితుల శ్రేయోభిలాషుల నుండి నాణేలు సేకరించినట్లు శివాచారి మేజర్ న్యూస్ కి తెలియజేశాడు. మహాశివరాత్రి రోజు ముప్పాళ్ళ మండలం లంకెల కూరపాడు లోని శివాలయానికి అందజేశారు, దీని తయారీకి 20 రోజులు సమయం పట్టిందన్నారు. వచ్చే సంవత్సరం కూడా వినూత్నంగా మరో శివలింగం తయారు చేస్తానని తెలిపారు.



# జ్ఞానజ్యోతి కార్యక్రమంలో అంగన్వాడీలకు శిక్షణ

**గుంటూరు మేజర్ న్యూస్ :**

గుంటూరు చౌత్ర సెంటర్ నందు గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జ్ఞానజ్యోతి మొదటి దశ ఆరు రోజులు శిక్షణా కార్యక్రమం ఈరోజు విజయవంతంగా ముగిసినది ఈ కార్యక్రమానికి సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి. విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు ప్లే స్కూల్ కు దీటుగా ప్రభుత్వ విద్యాశాఖ అంగన్వాడీ కేంద్రాలు విద్యార్థులను తీర్చిదిద్దడానికి విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్య కర్తలు ఈ శిక్షణ నిర్వహించబడుతుందని అన్నారు.



ఈ కార్యక్రమంలో విద్యార్థుల అభివృద్ధికి చేపట్టవలసిన పలు అంశాలలో శిక్షణ ఉందని అన్నారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిన విద్యాశాఖాధికారులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అబ్దుల్ ఖుదూస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి. ఖాసిం, డిఆర్పీలు శైలజ, అనురాధ పద్మలత తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల పట్టాభిషేకం ఆలపాటికే

## - జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**గుంటూరు మేజర్ న్యూస్ :**

సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఆలపాటి రాజాకు పట్టభద్రులు పట్టాభిషేకం చేయనున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. సమస్యల్ని పరిష్కరించటంలో ఘనాపాటి ఆలపాటి అంటూ వ్యాఖ్యానించారు. మంగళవారం కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాకు మద్దతుగా జనసేన పార్టీ శ్రేణులు పలు విద్యాసంస్థల్లో ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులతో పాటూ పలువురు విద్యార్థులను కలిసి ఆలపాటి రాజాకి మొదటి ప్రాధాన్యత ఓటుని వేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఎప్పుడూ ప్రజల మధ్యనే ఉండటానికి ఇష్టపడే ఆలపాటి రాజా గొంతుక పెద్దల సభకు అవసరమన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన విజయాన్ని మించి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజాకు రికార్డ్ స్థాయి మెజారిటీ ఇచ్చి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఆళ్ళ హరి కోరారు. కార్యక్రమంలో విద్యాసంస్థల నేత సందు శివ నాగేశ్వరరావు , జనసేన డివిజన్ అధ్యక్షులు మామిడి రామారావు , దాసరి వెంకటేశ్వరరావు , భూషయ్య , కరీదు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు నోటిఫికేషన్ నిలుపు చేయాలి: బొక్క

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన జూనియర్ సివిల్ జడ్జ్ నోటిఫికేషన్ తక్షణమే నిలుపుదల చేయాలనీ న్యాయవాది, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ సభ్యులు బొక్క సంగీత రావు అన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమ ఫలితం పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జీవిత త్యాగం వలన సుప్రీం కోర్టు వర్గీకరణ అమలు తీర్పు దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో NDA కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత యస్సి వర్గీకరణ అమలు నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఏక సభ్య కమిషన్ని నియమించి, కమిషన్ రిపోర్ట్ రావాల్సి ఉన్న ప్రక్రియ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో విడుదల చేసే ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ ని ప్రభుత్వం నిలుపుదల చేసింది. ఆ విషయం అందరికి తెలుసు. అలానే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నోటిఫికేషన్ కూడా నిలుపుదల చేయాలన్నారు. ఈ నోటిఫికేషన్ ఇవ్వడం ద్వారా దళిత జాతి న్యాయవాదులు ముఖ్యంగా మాదిగ కులానికి సంబంధించిన వారు చాలా నష్ట పోతారన్నారు. ఈ విషయాన్ని ఆయన పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

# కట్టమూరులో ఆటో బోల్తా



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**

సత్తెనపల్లి మండలం కట్టమూరు గ్రామం వద్ద మిర్చి కూలీల ఆటో బోల్తా పడింది.పొలం పనులకు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది.ఈ ప్రమాదంలో 7 మంది కూలీలకు స్వల్ప గాయాలు కాగా, ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. బాధితులు సత్తెనపల్లి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నరు.వీరంతా తెలంగాణ రాష్ట్రం సూర్యపేటకు చెందిన రైతు కూలిలు. పనుల కోసం సత్తెనపల్లికి వచ్చినట్లు సమాచారం.



# మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి

## గిరిజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా

పెదకాకాని మేజర్ న్యూస్ :-

మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పెదకాకాని పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. పెదకాకాని పరిధిలో సోమవారం కాళీ గార్డెన్ లో గల గోశాలలో సోమవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో నలుగురు కార్మికులు మృతి చెందిన సంఘ టన విదితమే. మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజన సంఘాలు మాట్లాడుతూ బాధ్యత కుటుంబాలను ఆదుకోవాలని, కుటుం బంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఆర్డీవో కె.శ్రీనివాసరావు, డీఎస్పీ మురళీకృష్ణ, ధర్నా వద్దకు చేరుకొని బాధిత కుటుంబాల వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ బాధిత కుటుంబాల వారికి రెండు సెంట్లు స్థలము, ఇల్లు నిర్మించు కునేందుకు గృహ నిర్మాణ శాఖ వారి ద్వారా రుణం ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తామని తెలిపారు. బాధ్యత కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇప్పించే విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేయడంతో ధర్నాను విరమించారు. కార్యక్రమంలో తహసిల్దార్ పి.కృష్ణ కాంత్, సీఐ టీపీ.నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలకు రూ. 20 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి

మృతుల కుటుంబాలకు రూ. 20 లక్షల ఎక్స్గ్రేషియాతో పాటు మృతుల కుటుంబాలలో ఒక్కొక్కరికి ఉద్యోగం కల్పిం చాలని పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి సత్యనారాయణ (బుజ్జి) డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ పెదకాకాని



పరిధిలోని కాళీ గార్డెన్ ఆవులు సంఘంలో ప్రమాదవశాత్తు విద్యుత్ శాఖతో మృతి చెందిన వారు వ్యవసాయ కార్మికులు పొట్టకూటి కోసం ఆవుల సంఘంలో పనిచేస్తున్నారని అన్నారు. వారి కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి, షేక్. ఆశాబి, నాయుడు గంగా, దర్శి లింగారావు, మండే రవీంద్రబాబు, అర్థల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ బాలాత్రిపురసుందరి దేవి రూపములో శ్రీ భ్రమరాంబ అమ్మవారు



పెదకాకాని మేజర్ న్యూస్ :-శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము నందు శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవముల 3వ,రోజు శ్రీభ్రమరాంబ అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులుదర్శించుకున్నట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. ఉ.గం. 5 లకు సుప్రభాతసేవ, మహా హారతులతో మొదల్కై శ్రీ స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాథ రుద్రాభిషేకములు, అమ్మవారికి కుంకుమ పూజలు సా. గం.5 నుండి నిత్యోపాశన, గ్రామబలిహరణ, పంచహారతులు సా. 6 లకు శ్రీ స్వామి వారిని నరనంది వాహనముపై గ్రామోత్సవమును అత్యంత వేడుకగా నిర్వహించినారు.సాయంత్రం పెదకా కాని పుర వీధులలో మయూర (నెమలి) వాహనముపై గ్రామోత్సవము మేళతాళముల నడుమ అత్యంత వైభవోపేతముగా జరిగింది. భక్తులు, పెదకాకాని గ్రామ ప్రజలు గ్రామోత్సవము నందు శ్రీ స్వామి, అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. మంగళవారము సాంస్కతిక కార్యక్రమములలో భాగముగా శ్రీ రాధాకృష్ణ భజన సమాజము, పాతూరు వారిచే భజన కాలక్షేపము, కె.వెంకటేశ్వరరావు, వెనిగండ్ల వారిచే భక్తిరంజని, శ్రీ వీరభద్ర సాంస్కృతిక కళాసమితి, వెనిగండ్ల వారిచే శ్రీ సత్య హరిశ్చంద్ర నాటకము నుండి అడవిసీను, వారణాసి సీను, కాటిసీను మొదలైన సాంస్కతిక కార్యక్రమము భక్తులను రంజింపచేసినవి. ఆలయము విచ్చేయు భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ,ఉచిత ప్రసాద వితరణ దాతల సహాకారము ఏర్పాటు చేసినట్లు, రెవిన్యూ, పోలీసు, వైద్య, అగ్నిమాపక, పంచాయితీ, విద్యుత్ తదితర శాఖల సహాకారముతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు విజయవంతం చేయుటకు తగు చర్యలు తీసుకున్నట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. మహాశివరాత్రి పర్వదినమున సాంస్కృతిక కార్యక్రమములో భాగముగా సాయంత్రం గం.6.30 నుండి కాల్శ్రీ డాన్స్ అకాడమీ, పెదకాకాని వారిచే కూచిపూడి నృత్యము, గం.7ల నుండి శ్రీ అభినయ కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ, గుంటూరు వారిచే కూచిపూడి నృత్యము కార్యక్రమములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఈ- పంట నమోదు త్వరితగతిన పూర్తి చేయాలి

-ఏవో సుగుణా బేగం



నూజెండ్ల మేజర్ న్యూస్:- ఈ-పంటలో నమోదు చేసు కున్న రైతులందరూ తప్ప నిసరిగా ఈ-కేవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి సుగుణా బేగం షేక్ తెలిపారు. మండల కేంద్రమైన నూజెండ్ల రైతు సేవా కేంద్రంలో జరుగుతున్న ఈ-కేవైసి, ఈ-పంట నమోదుని ఆమె పర్యవేక్షించారు. వాస్తవ సాగుదారులకు మేలు కలిగేలా ఈ- పంట నమోదులో రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణలు తీసుకొచ్చిందని, పంటను అమ్ముకోవడానికే పరిమితం కాకుండా, సాగు ఉత్పాదకాలు, పంట రుణాలు, సున్నా వడ్డీ, పెట్టుబడి రాయితీ, పంటల బీమా, పంట నష్టపరిహారం వంటి ఏ లబ్ధి పొందాలన్నా ఈ-పంట నమోదుతో పాటు ఈ-కేవైసి వివరాలు ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతు సేవా కేంద్రాలలోని వీఏఏ/విహెచ్ఏల ద్వారా మార్చి నెల 3వ తేదీలోపు ఈ-పంట మరియు ఈ-కేవైసి చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు జి.మౌనిక,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నగర శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత

నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ : గుంటూరు నగర శివారు ప్రాంతాల అభివృద్ధికి ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రధానంగా మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం అడవితక్కెల్లపాడు రాజీవ్ గృహకల్ప సముదాయం, స్వర్ణభారతి నగర్, అశోక్ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబంధిత



అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అడవితక్కెళ్ళపాడు రాజీవ్ గృహకల్ప ప్రాంతాన్ని పరిశీలించి, పారిశుధ్య పనులపై స్థానికుల ఫిర్యాదు మేరకు మెరుగైన చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. త్రాగునీటి సరఫరా, డ్రైన్ల సమస్యలపై ఇంజినీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అశోక్ నగర్ లో పలు అభివృద్ధి పనులను పరిశీలించి, పనులు జరిగే సమయంలో తప్పనిసరిగా ఎమినిటి కార్యదర్శులు అక్కడే ఉండి నిర్దేశిత ప్రమాణాలకు తగిన విధంగా పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలన్నారు. అనంతరం ఆర్టీఓ కార్యాలయం దగ్గర అన్న క్యాంటీన్ ని పరిశీలించి, క్యాంటీన్ లో త్రాగునీటి సరఫరాపై ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతి రోజు డిమాండ్ కి అనుగుణంగా ఆహారం అందుబాటులో ఉంచాలని అక్షయపాత్ర ప్రతినిధులను ఆదేశించారు. పర్యటనలో డిఈఈ శ్రీనివాస్, ఆర్ఓ రవికిరణ్ రెడ్డి, ఏసిపి రెహ్మాన్, ఏఈలు, టిపిఎస్ లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మౌలిక సౌకర్యాలు పై సిబ్బందికి పలు సూచనలు



నూజెండ్ల మేజర్ న్యూస్:- ఈనెల 27 న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లను తహసీల్దార్ రమేష్ కుమార్ మంగళవారం పరిశీలించారు.పోలింగుకు అనుకూలంగా గదుల్లో మౌలిక సౌకర్యాలు పై సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పోలింగ్ సందర్భంగా స్టేషన్ నుండి 100 మీటర్లు పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సిసి కెమెరాలు ఏర్పాటులో పర్యవేక్షణలో ఎన్నికలు జరుగుతున్నాయి అన్నారు. మండల పరిధిలో 1011 ఓట్లు ఉండగా 1 నుండి 600 నంబరు వరకు 365 బూత్,601 నుండి మిగిలినవి 365/A బూత్‌ను కేటాయించడం అయిందన్నారు.


# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శ్రీమంతం కార్యక్రమం


పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ : పిడుగురాళ్ల పట్టణంలోని స్థానిక మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు విద్యాధికారి వై శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సిడిపిఓ టి ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో జ్ఞాన జ్యోతి కార్యక్రమంపై వారం రోజులుగా శిక్షణ కార్యక్రమ నిర్వహించారు. మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ ధనలక్ష్మి , సిడిపిఓ కార్యాలయ సిబ్బంది. అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా మంగళవారం చివరి రోజు కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారి టి ప్రసన్న కుమారి మాట్లాడుతూ సీమంతం తల్లి సౌభాగ్యాన్నీ, పుట్టబోయే బిడ్డ దీర్ఘాయుష్మనూ కోరుతూ చేసేది. కడుపులో బిడ్డ ఆరోగ్యకరంగా ఎదగాలనే ఆశయంతో ఈ వేడుక చేస్తారు. గర్భిణి శారీరకంగానూ, మానసికంగానూ ఉల్లాసంగా ఉండాలని కాంక్షిస్తూ దీనిని నిర్వహిస్తారు. 'స్త్రీ సంస్కార రూపం సీమంతోన్నయనాఖ్యం కర్మచ తంత్రేణ కరిష్యే' అనే సంకల్పంతో సీమంతం చేస్తారు.ప్రారంభ తరగతులలో ఆటల - ఆధారిత అభ్యసన, సముగ్రాభివృద్ధి, బాల్యారంభ, సంరక్షణ, విద్యా, జాతీయ విధానం, పిల్లల అభ్యాసనలో తల్లిదండ్రుల భాగస్వామ్యం, సమాజ





భాగస్వామ్యం గురించి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు కోర్సు డైరెక్టర్ గా ఎల్ ధనలక్ష్మి, రిసోర్స్ పర్సన్‌గా ఓ పోతురాజు, టి.ప్రసన్న కుమారి, ఎస్ నాగమణి, రత్నకుమారి వ్యవహరించారు. పర్యావరణ బాధ్యతలను ఎంఈఓ వై శ్రీనివాసరావు, ఎం లక్ష్మణ్ వ్యవహరించారు.


శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము
పెదకాకాని (గ్రా & మం), గుంటూరు జిల్లా.
మహాశివరాత్రి బ్రహ్మోత్సవముల
ఆహ్వానము
ది. 26-02-2025 బుధవారము రాత్రి . 02:00 గం.లకు
"శ్రీ స్వామి వారి కళ్యాణమహోత్సవము"
ది. 27-02-2025 గురువారము సా. 05:00 గం.లకు
" శ్రీ స్వామి వారి రథోత్సవము"
ది. 28-02-2025 శుక్రవారము సా. 05:00 గం .లకు
" శ్రీ స్వామి వారి తెప్పోత్సవము "
అత్యంత వైభవముగా జరుగును
కావున భక్తులు శ్రీ స్వామి వారిని అమ్మవారిని దర్శించి
వారి కృపకు పాత్రులు కాగలరు
శ్రీ స్వామి వారి సేవలో
జి.వి.డి.ఎన్. లీలా కుమార్
ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి


హర హర మహాదేవా... శంభో శంకర
మహాశివరాత్రి
శుభాకాంక్షలు..
కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారమై
వెలుగొందుతూ రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్న
కోటప్పకొండ కోటయ్య స్వామి తిరునాళ్ళకు
విచ్చేయుచున్న భక్త మహా జనానికి స్వాగతం.. సుస్వాగతం..
ఆ శివయ్య ఆశీస్సులు ప్రతిఒక్కరికి మెండుగా ఉండాలని
మనసారా కోరుకుంటూ...
ఇట్లు : చంద్రశేఖర్, ఇ.ఓ.
మరియు కోటప్పకొండ దేవాలయ అధికారులు సిబ్బంది,
కోటప్పకొండ, నరసరావుపేట, పల్నాడు జిల్లా.


రాష్ట్ర ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు,
కార్యకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మహా శివరాత్రి శుభాకాంక్షలు..
మీ పూసల హఫీజ్
దాచేపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల
చైర్మన్, పల్నాడు జిల్లా.

# తెనాలి డివిజన్‌లో 144సెక్షన్ అమలు

## - డీఎస్పీ బి. జనార్ధనరావు



**- తెనాలి, మేజర్ న్యూస్**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ను దృష్టిలో ఉంచుకుని తెనాలి సబ్ డివిజన్ పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉందని డీఎస్పీ బి జనార్ధన రావు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం నుండి ఈ నెల 28 వ తేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్, 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం మాట్లాడుతూ తెనాలి సబ్ డివిజన్ పరిధిలో, పది పోలింగ్ కేంద్రాలు, 36 పోలింగ్ బూతులు ఉన్నాయన్నారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు వీలుగా ప్రజలు సహకరించాలని కోరారు. ఓటు అర్హత లేని వారు పోలింగ్ కేంద్రాల వద్ద గుమి కూడా రాదన్నారు. అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మొత్తం వందమంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా, క్వారీ తిరునాళ్ళకు బందోబస్తు ఉంటుందని, తెనాలి నుండి నారాకోడూరు మీదుగా గుంటూరు వెళ్ళు వాహనాలను, దారి మళ్ళించనున్నామని తెలిపారు. 26,27, తేదీలలో తెనాలి నుండి గుంటూరు వెళ్ళాల్సిన వాహనాలను, తెనాలి వయా కొలకలూరు మీదుగా గుంటూరుకు వెళతాయన్నారు. తెనాలి నుండి పొన్నూరు వెళ్ళు వాహనాలను, వయా వడ్లమూడి, చేబ్రోలు మీదుగా పొన్నూరు వెళతాయన్నారు. భారీ వాహనాలకు అనుమతి లేదన్నారు. తిరునాళ్ళకు వెళ్ళు భక్తులు తగుజాగ్రత్తలు పాటించి, పోలీసుశాఖకు సహకరించాలన్నారు.

# మహాశివరాత్రి ప్రభలను సందర్శించిన కన్నా





సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణం వడ్డవల్లిలో శివరాత్రి సందర్భంగా కోటప్పకొండ వెళ్లే ప్రభలను మాజీ మంత్రి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సందర్శించారు. ఆంజనేయస్వామి గుడి, పోలేరమ్మ గుడులలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నుండి రెండు ప్రభలకు కొబ్బరికాయ కొట్టి పూజ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభల నిర్వాహకులు బుడగాల. సుబ్బారావు. మాజీ కౌన్సిలర్. ఏం. ఆదయ్య. నాయకులు. మున్సిపల్ మాజీ చైర్మన్ వై రామస్వామి. రాజుపాలెం మాజీ యార్డ్ చైర్మన్. పి వెంకట కోటయ్య. నాయకులు డి నాగేశ్వరరావు. కెసత్యనారాయణ. జానీ . బి శ్రీనివాసరావు. వీర భాస్కర్ రెడ్డి. భవనారాయణ. కార్మిక నాయకుడు కంబాల శ్రీనివాస్. వెంకట్రావు. హనుమంతరావు. అంకమ్మరావు. వీరాంజనేయులు. కోటేశ్వరరావు. రామారావు. తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో నేడు రేపు 144 సెక్షన్ అమలు



వెల్దుర్తి మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం లో నేడు, రేపు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో 144 సెక్షన్ ను విధించినట్లుగా వెల్దుర్తి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సమంధర్ వలి మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజల సహకరించాలని, గుంపులుగా తిరగడం, రాజకీయ ప్రచారాలు చేయడం, రాజకీయ బ్యానర్లు, ఓటర్లను ప్రలోభ పెట్టడం వంటి కార్యక్రమాలు చేయకూడదని తెలియజేశారు. ఈ విధమైన దుశ్చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఆలపాటి విజయం ఆకాంక్షిస్తూ కూటమి శ్రేణుల ప్రచారం

**తెనాలి, మేజర్ న్యూస్**

కూటమి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించుకోవడం ద్వారా పట్టభద్రులకు ప్రభుత్వానికి వారధిగా మెరుగైన సేవలు అందిస్తారని కూటమి నాయకులు పేర్కొన్నారు. ఆలపాటి విజయాన్ని కోరుతూ మంగళవారం పట్టణంలోని మారిస్ పేట తదితర ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. స్థానిక నల్లమోతు చెంచు రామానాయుడు స్కూల్, బ్యాంకు కార్యాలయాలు సందర్శించి, నమూనా బ్యాలెట్ పేపర్లను పంపిణీ చేస్తూ, మొదటి ప్రాధాన్యత ఓటుగా,ఒకటి అంకెవేసి,ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు, బలం చేకూర్చాలని కోరారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు సౌపాటి కిరణ్, బిజెపి నాయకులు సిహెచ్ విజయభాస్కర్ రెడ్డి, జనసేన నాయకులు నన్నపనేని రాంబాబులు మాట్లాడుతూ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. మొదటి ప్రాధాన్యత ఓటును ఆలపాటి రాజేంద్ర




ప్రసాద్‌కు వేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో మైలా హరికృష్ణ, అక్కేశ్వరరావు, రావూరి ఆనంద్, బొబ్బిళ్ళపాటి ప్రసాద్, గిరీష్ గౌడ్, కటేవరపు సురేష్, మైలా సుధీర్, చల్లగాలి శివశంకర్ రాజు, మువ్వ దిలీప్, గాజుల వర్తి సురేష్, కటారి వాసుదేవ నాయుడు తదితర కూటమి పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలి



**తెనాలి, మేజర్ న్యూస్** గుంటూరు కృష్ణా జిల్లాల పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి గౌరవనీయులు మాజీ మంత్రివర్యులు ప్రముఖ సీనియర్ న్యాయవాది అయినటువంటి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని బార్అసోసియేషన్ అధ్యక్షులు బేతాళ ప్రభాకర్, సీనియర్ న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావులు కోరారు. స్థానిక కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం న్యాయవాదుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ లాంటి మంచి అనుభవం ఉన్నటువంటి రాజకీయ నాయకుడిని పట్ట భద్రుడుగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించవలసిన ఆవశ్యకత ఎంత ఉందని అన్నారు. న్యాయవాదిగా మన న్యాయవాదుల సమస్యలను రాజేంద్రప్రసాద్‌ను ఎన్నుకోవడం ద్వారా అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు ఒక మాజీ మంత్రిగా స్థానికంగా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ కార్యకర్తలకి వెన్నుదన్నుగా పార్టీలకు అతీతంగా కులాలకు అతీతంగా అందర్నీ కలుపు పోయేటు వంటి మనస్తత్వం ఉన్నటు వంటి వ్యక్తిని శాసనమండలికి పంపడం ద్వారా మనం మంచి నాయకత్వాన్ని ఓ మంచి నాయకుడిని మన ప్రాంతం నుంచి పెద్దల సభకి పంపించాలని కోరారు. న్యాయవాదులందరూ 27వ తారీఖున జరిగేటువంటి ఎన్నికలలో ప్రతి ఒక్కరు కూడా ఓటు వేయాలని అలాగే మీ కుటుంబ సభ్యులు మీ స్నేహితుల ద్వారా ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయనను అఖండ విజయంతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు తాడిపోయిన శ్రీనివాసరావు, వెలువోలు రాఘవయ్య, ప్రధాన కార్యదర్శి హరిదాస్ గౌరీ శంకర్, మద్ది మల్లికార్జున రావు, వైస్ ప్రెసిడెంట్ అన్నం పిన్నారావ్, ఎన్ వి మహేష్, మహిళా న్యాయవాదులు అనిత, శ్యామల, షేక్ రెహనా, పుణ్యవతి, శారద బిజెపి నాయకులు న్యాయవాది హరికృష్ణ పాల్గొన్నారు.

# ఆలపాటిని ఎమ్మెల్సీగా గెలిపించండి



**మాచవరం, మేజర్ న్యూస్ :** కూటమి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించండి అంటూ కూటమి శ్రేణులు, టిడిపి మండల కమిటీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో ప్రచారాలు నిర్వహిం చారు. ఆలపాటి విజయాన్ని సాధించుకోవాలని, ఆలపాటి ఎమ్మెల్సీ నమూనా బ్యాలెట్ పేపర్లను పంపిణీ చేస్తూ, మొదటి ప్రాధాన్యత ఓటుగా,ఒకటి అంకెవేసి,ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు, గెలుపు సాధించుకోవాల్సిన అవసరం మనకు ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు, టిడిపి క్లస్టర్ ఇన్చార్జిలు ఎడ్లపల్లి రామారావు, యామని రామారావు, టిడిపి సర్పంచులు ఎల్ శివ పార్వతి సాంబశివరావు, యామని రామారావు, గుదే రామారావు, పి నరసింహారావు, పి నరేంద్ర,బీసీ సెల్ ఎన్ శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ శవిరి బాబు, నియోజక మైనార్టీ నాయకులు అబ్దుల్లా, నాగేశ్వరరావు, ఎల్ వెంకటేశ్వర్లు,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఖాజావలి, బిసి మండల సీనియర్ నాయకులు బడుగుల శ్రీను, మాజీ ఎంపీపీ కత్తి సరోజినీ శ్రీనివాస రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు షేక్ అస్సాన్వలి మాజీ సర్పంచ్ మాబువలి, అల్లావుద్దీన్, వివిధ గ్రామాల టిడిపి నాయకులు కూటమి నాయకులు తదితర కూటమి పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో కందులు కొనుగోలు చేస్తాం- ఏవో



**మాచవరం , మేజర్ న్యూస్**

మాచవరం మండలంలోని శ్రీ రుక్మిణీ పురం, నాగేశ్వర పురం తండా గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి కె. రామమ్మ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పంటలను పరిశీలించి రైతులకు ప్రస్తుత కాలంలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా గంగి రెడ్డి పాలెం లో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు గూర్చి మాట్లాడుతూ "మండలంలో సొంత పొలం ఉన్న ప్రతి రైతు సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

అలాగే మన మండలంలో కందుల కొనుగోలు చేయటం జరుగుతుందని దాని కొరకు ఈ పంటలో కంది నమోదైన రైతులు మీ సమీపంలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి కందులు కొనుగోలు కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు క్వింటాకు మద్దతు ధర 7550/- రూపాయలు చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది యం.నరసయ్య ఎస్.కె.యాకోబు మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

## నేడు మహాశివరాత్రికి మొర్జంపాడుకు ఎమ్మెల్యే యరపతినేని రాక

**మాచవరం, మేజర్ న్యూస్:** మాచవరం మండలంలోని మొర్జంపాడు గ్రామంలో వేంచేస్తున్న శ్రీ బుగ్గ మల్లేశ్వర స్వామి వారి దేవాలయమునకు గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు బుధవారం ఉదయం 11:00 గంటకు మాచవరం మండలం, మోర్జం పాడు గ్రామంలోని శ్రీ భ్రమరాంబ సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారని టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు, టిడిపి పార్టీ కార్యాలయం నుండి తెలిపారు.

## విద్యార్థులకు ఉచిత పరీక్ష సామాగ్రి

**దుర్గి, మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మార్చి 1 నుండి ప్రారంభంకానున్న ఇంటర్మీడియట్ పరీక్షలనిమిత్తం విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా ఎగ్జామినేషన్‌కు ప్యాడ్స్, పెన్స్, స్కేల్స్, పెన్సిల్స్‌ను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా,,కె రామకోటయ్య, ఎంబిఎస్. కోటేశ్వర రావు పి .నాగుర్ వలి, కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు, ఉపాధ్యాయులు మరియు రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల ప్రతినిధి కె. సుధాకర్ రావు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్స్ కి సమగ్ర అభివృద్ధి పై అవగాహన సదస్సు

**దుర్గి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండల పరిధిలో ఉన్న అంగన్వాడీ టీచర్స్ కి మంగళ వారం. మండల కేంద్రంలోని జేపీహ స్కూల్ నందు గత ఐదు రోజుల నుండి హబ్ అంగన్వాడీ సెంటర్ విశిష్టత గురించి మరియు సమగ్ర అభివృద్ధి పై పూర్తి అవగాహశిక్షణ ను ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగమణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ లు సాంబశివరావు , బెంజిమన్ మరియు అంగన్వాడీ సిబ్బందిలు పాల్గొన్నారు.

## 27, 28 న బిఆర్ స్టేడియం రిజర్వాయర్ పరిధిలో త్రాగునీటి సరఫరాలో అంతరాయం

### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని బిఆర్ స్టేడియం రిజర్వాయర్ పరిధిలోని త్రాగునీటి సరఫరా జరిగే పాత 600ఎంఎం దయా ఔట్లెట్ ఆర్సీసి డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ మరమత్తు పనులను ఈ నెల 27(గురువారం) ఉదయం సరఫరా అనంతరం చేపట్టడానికి జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారని, పనుల వలన 27 (గురువారం) సాయంత్రం నుండి 28 (శుక్రవారం) వరకు త్రాగునీటి సరఫరాలో అంతరాయం కల్గుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని, మెరుగైన త్రాగునీటి సరఫరా చేసేందుకు పైప్ లైన్ల మరమత్తులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించామన్నారు. అందులో భాగంగా బిఆర్ స్టేడియం రిజర్వాయర్ పరిధిలోని పైప్ లైన్ మరమత్తు పనులను చేపట్టడం జరుగుతుందని, పనుల వలన పాత గుంటూరు, ముగ్గూం నగర్, విజయశాంతి నగర్, భగత్ సింగ్ నగర్, నాగాలక్ష్మీ నగర్, యానాది కాలనీ, దుర్గా నగర్, ప్రియాంక గార్డెన్స్, ఆనందపేట జీరో లైన్, జానీ మృత్యుంజయ నగర్, జానీ స్వరాజ్య నగర్, గౌడ కాలనీ, జికె నగర్, ఎల్బీ నగర్, అలీ నగర్, అంకమ్మతల్లి గుడి రోడ్, రాములు వారి వీధి, సత్యనారాయణ స్వామి గుడి వీధి, యాదవుల బజార్, డబ్బాల సందు, పొన్నూరు రోడ్ ఎడమ ప్రాంతం, ఇసుక వాగు వీధి, ముఫ్తీ వారి వీధి, పాల హాస్పిటల్, మేకల వారి వీధి, సేవ సంగంవారి వీధి, లాల్ జాన్ బాష షాదీ ఖానా ప్రాంతం, మంత్రివారి వీధి, సంగడి గుంట, బాబుజి రోడ్, వడ్డే గూడెం, కబాడీ గూడెం, లాంచేస్టర్ మెయిన్ రోడ్ తదితర ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాలో అంతరాయం కల్గుతుందని, తిరిగి మార్చి 1వ తేదీ ఉదయం నుండి యధావిధిగా సరఫరా జరుగుతుందని తెలిపారు. కావున నగర ప్రజలు తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకొని, నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు.

## పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు గెలుపునకు సహకరించండి

**- పిడిఎఫ్ మాజీ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రమణ్యం**



**గుంటూరు మేజర్ న్యూస్ :** నిజాయితీ నిబద్ధ గల పిడిఎఫ్ శాసనమండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం చివరి రోజైన జిల్లా కోర్టు, వివిధ ఇంజనీరింగ్ కళాశాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కేఎస్ లక్ష్మణరావు 14 సంవత్సరాలుగా శాసనమండలి సభ్యులుగా ఉంటూ ప్రజా సమస్యలపై పని చేశారని, 14 సంవత్సరాల కాలంలో ఎటువంటి అవినీతి మరకలు లేకుండా నిజాయితీగా ప్రజల పక్షాన పోరాటాల నిర్వహించారన్నారు. శాసనమండలిలో ప్రజా గళం వినిపించడం కోసం పిడిఎఫ్ అభ్యర్థులు అవసరం అని, శాసనమండలి ఏర్పడిన దగ్గర నుండి పిడిఎఫ్ అటువంటి పాత్ర నిర్వహిస్తుందన్నారు.

అనేక సందర్భాల్లో వివిధ రకాల లో ప్రలోభాలకు గురి చేయాలని ప్రయత్నాలు చేసిన వాటన్నిటిని తిప్పి కొట్టి నిజాయితీ వైపు మాత్రమే నిలిచాన్నారు. పిడిఎఫ్ అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట అన్ని తరగతుల నుండి విస్తృతమైన మద్దతు తెలుపుతున్నారని, ఈ పని చేసిన కాలంలో ఎటువంటి రిమార్కు లేకుండా సానుకూలమైనటువంటి వాతావరణంలో ఆహ్వానించడం వందలాది మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా లక్ష్మణరావు గెలుపు కోసం కృషి చేస్తున్నారని ఇది పిడిఎఫ్ నైతిక విజయం అన్నారు. రానున్నటువంటి రెండు రోజుల్లో ప్రలోభాలకు అధికార పార్టీ గురిచేయాలని చూసిన వాటన్నిటిని విజ్ఞులైన పట్టభద్రులు తిప్పుకొడతారని, ప్రజా పక్షాన నిలిచే పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. సోషల్ మీడియాలో వివిధ రకాల తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, నిజంగా నిజాయితీగా ఎదుర్కొనే ధైర్యం లేక ఇటువంటి చవకబారు రాజకీయాలు చేయుట సరికాదన్నారు. విజ్ఞులైన పట్టభద్రులు అన్ని విషయాలు గమనిస్తున్నారని 27వ తారీఖున జరగనున్న ఎన్నికలను ప్రభుత్వం ఎన్నికల సజావుగా జరిగే విధంగా చర్యలు కూడా చేపట్టాలని కోరారు. జిల్లా కోర్టు, వివిధ విద్యాసంస్థల్లో ప్రచారంలో అపూర్వమైన స్పందన లభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత న్యాయవాది పెనుగొండ లక్ష్మీనారాయణ, టి ఆర్ రమేష్, జాషువా, బి లక్ష్మణరావు, భాషా , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు చేయూతనిచ్చిన ' బుద్ధిజం.'

**ధర్మ దీపం ఫౌండేషన్ ఆధ్వర్యంలో, నమో బుద్ధ సౌజన్యంతో అంగన్ వాడి కేంద్రంలో మంచినీటి బోరు ఏర్పాటు.**





**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :** బుద్ధిజాన్ని అనుసరిస్తున్న వాళ్ళు తమ జీవితకాలంలో వస్తున్న సంపాదనతో ఎంతో కొంత సేవా కార్యక్రమాలకు వినియోగించాలనేది వారి ధార్మిక సూత్రం. నాగార్జున యూనివర్సిటీలో బుద్ధిజం చదువుతున్న బర్మా, వియత్నం తదితర దేశాలకు చెందిన విద్యార్థులు ధర్మదీపం ఫౌండేషన్ పేరుతో ఏర్పాటయ్యారు. దీనిలో భాగంగా నమో బుద్ధ ప్రాజెక్టు ను రూపొందించి గ్రామీణ ప్రాంతాలలో పేద వర్గాలకు, ఊరికి చివరన ఉన్న కాలనీలకు, చిన్నారులకు మంచినీటి వసతి కల్పించేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతోంది. జిల్లావ్యాప్తంగా ఈ ప్రాజెక్టులో భాగంగా 15 మంచినీటి బోర్లను ఏర్పాటు చేశారు. మంగళవారం మండల పరిధిలోని బొల్లవరం గ్రామంలో దీర్ఘకాలికంగా మంచినీటి కోసం ఇబ్బంది పడుతున్న అంగన్వాడి కేంద్రంలో ఈ ఫౌండేషన్ బోరును ఏర్పాటు చేసింది. యూనివర్సిటీలో పిహెచ్డీ చేసిన విద్యార్థులం ఈ ఫౌండేషన్ ఏర్పాటుచేసి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బుద్ధిజం విద్యార్థి తెలిపారు. బొల్లవరం గ్రామంలో అంగన్వాడి సెంటర్లో మంచినీటి కోసం ఆయా చాలా కాలంగా బయట నుంచి నీరు తీసుకొస్తుందని,ఈ బుద్ధిజం ప్రాజెక్టు ద్వారా మంచినీటి బోరు ఏర్పాటు చేసి చిన్నారులకు మంచినీటి వసతి కల్పించడం అభినందనీయమని ఎంఈవో–2 ఎం సీతారామరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయం మహిళా కార్యదర్శి,అంగన్వాడి సిబ్బంది, తదితరులు బుద్ధిజం ప్రాజెక్టు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా అసెంబ్లీ, స్పీకర్ ఇవ్వలేరు : చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్** గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలో మాట్లాడిన చీఫ్ విప్ జీవీ. వైకాపాకు ప్రజలే తిరస్కరించిన ప్రతిపక్ష హోదాను అసెంబ్లీగానీ, స్పీకర్ గానీ ఇవ్వలేరని జగన్ ఇక నైనా గుర్తించాలని హితవు పలికారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అది మరిచిన వైకాపా ఎమ్మెల్యేలు గవర్నర్ ప్రసంగం సమయంలో సభ్యత, సంస్కారం వదిలి పెట్టి ప్రవర్తించిన తీరు సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. 8నెలలుగా జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై గవర్నర్‌ప్రసంగంలో చాలా స్పష్టంగా చెప్పారని అది కనీసం వినకుండా వ్యవహరించారని మండిపడ్డారు. జగన్, వైకాపా ఎమ్మెల్యేలు ఒక్కరోజైనా సభకు రాకపోతే పదవిపోతుందనే వచ్చారు తప్ప ప్రజల పట్ల గౌరవం ఉండి కాదని చురకలు వేశారు. ప్రజాసమస్యల పట్ల జగన్‌కు, వైకాపా ఎమ్మెల్యేలకు ఏమాత్రం గౌరవం లేదని స్పష్టంగా అర్థమవుతోందన్న చీఫ్‌విప్ జీవీ వాళ్ల ను ఇలానే వదిలేస్తే ఓడిపోయిన ఎమ్మెల్యేలను కూడా సభకు రావాలని డిమాండ్ పెడతారని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం విలువలు తెలియనివారు ప్రతిపక్ష హోదా అడగడం దురదృష్టకరం: ప్రజలు 11మందిని గెలిపిస్తే సభలో 11 నిమిషాలు మాట్లాడలేక పోయిన వాళ్లను చూసి ఆ 11మందినైనా ఎందుకు గెలిపించామని ప్రజలు బాధ పడుతున్నారన్నారు. మంగళవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యావాద తీర్మానంపై చర్చ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు చీఫ్ విప్ జీవీ. అయిదేళ్లుగా మిగిల్చిన గుంతలను 8నెలల్లోనే పూడ్చి గుంతల్లేని రాష్ట్రంగా చంద్ర బాబు తీర్చిదిద్దారన్నారు. ఒక్కసంతకంతో పింఛన్లు పెంచారని, సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఉచిత గ్యాస్‌ను అమలు చేస్తున్నారన్నారు. ఇచ్చిన ప్రతిహామీ నెరవేర్చేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే నిజమైన అభివృద్ధి అన్న స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నట్లు గుర్తు చేశారు. రాష్ట్రాన్ని రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో నెట్టారని, బడ్జెట్ నిధులన్నీ ఏం చేశారో తెలియని దుస్థితిలోకి నెట్టారని వాపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం సహకారంలో అమరావతి, పోలవరాన్ని ముందుకు తీసుకుని వెళ్తున్నారన్నారు. పల్లె సీమల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఎన్నో అభి వృద్ధి పనులు చేస్తున్నారని, నిధులు ఇస్తున్నారని తెలిపారు. దావోస్ సదస్సులు సహ వివిధ ప్రయత్నాల ద్వారా రూ. 6లక్షల కోట్ల పెట్టుబడులతో 4లక్షల మందికి ఉద్యోగాలు కల్పించబో తున్నారని తెలిపారు.

ఉచిత ఇసుక, మద్యం విధానం సంస్కరణ ద్వారా కూటమి ప్రభుత్వంలో ఎన్నో మార్పులు తీసుకుని వచ్చిందన్నారు. విద్యుత్ ఛార్జీలు కూడా గ్రీన్ పవర్ ద్వారా ముందుకు వెళ్తున్నారని తెలిపారు.

శాంతిభద్రతలు పూర్తిగా అదుపులోకి పెట్టారని, 2047కి స్వర్ణాంధ్ర ప్రదేశ్, ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ లక్ష్యాలతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.ప్రజలు మరో 20 ఏళ్ల కూటమిని కొనసాగిస్తే ఏపీ అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలవడం ఖాయమన్నారు.